www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 మే 2023 | 5 | కాకినాడ



త్వరలో తడిచెత్త నుంచి సిఎన్‌జి గ్యాస్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తడి చెత్త నుంచి సి.ఎన్.జి గ్యాస్ ఉత్పత్తి చేసే బయో మెథనేషన్ ప్లాంట్ త్వరలోనే ఏర్పాటు కానుందని కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన బయోమెథనేషన్ ప్లాంట్ ప్రతిపాదించిన చొల్లంగి ప్రాంతాన్ని సందర్శించారు. సుమారు ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ 10 కోట్ల ఖర్చుతో రోజుకి 40 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా గోలీలపేటలోని యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నగరంలోని కుక్కలకు జరుగుతున్న ఏబిసి ఆపరేషన్ ప్రక్రియను పరిశీలించారు. డాక్టర్ పృథ్వీ చరణ్, సానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు



అచ్చంపేటలో వర్షాలకు పాడైన వరిపంటను పరిశీలిస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌ల, నాగేశ్వరరావు



లచ్చిపాలెం గ్రామంలో నీట మునిగి కుళ్లిపోతున్న వరి దుబ్బులను పరిశీలిస్తున్న రాజబాబు

మిల్లర్ల జాప్యాన్ని అరికట్టాలి

దళారుల ఉచ్చులో రైతులు పడకుండా చూడాలి రైతు, కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ధాన్యం తీసుకోవడంలో మిల్లర్లు ఆలస్యం చేయడాన్ని నిరోధించాలని, ప్రైవేట్ వ్యాపారులు, దళారుల ఉచ్చులో రైతులు చిక్కి నష్టపోకుండా చూడాలని రైతు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, ఎం.రాజశేఖర్‌లు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వర్షాలకు పంట నష్ట పోయిన గ్రామాలు, ధాన్యం రాసులు, పొలాల్లో వున్న పనలను అచ్చంపేట, గొంచాల, వేమవరం, ఉండూరు గ్రామాల్లో వారు పర్యటించి పరిశీలించి రైతులు సమస్యలు తెలుసు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతుల ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా తీసుకోకపోవడం ఆలస్యం చేయడం వలన రైతులు ఒత్తిడికి గురయి తక్కువ ధరకు దళారుల ద్వారా ధాన్యం అమ్ముకుంటూ నష్టపోతున్నారని, రైతులు తక్కువకే అమ్ముకునేలా, మిల్లర్లు దళారులను అడ్డం పెట్టు కుంటున్నారన్నారు. ఇది ప్రతి మండలం లోను జరుగు తుందని దీనిని అరికట్టాలని రైతు, కౌలు రైతు సంఘాలు జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరావు, ఎం.రాజశేఖర్‌లు కోరారు. ఉండూరులోని రైతు భరోసా కేంద్రంలో వున్న మండలం ధాన్యం కొనుగోలు ప్రత్యేకాధికారి పి.వసంత మాధవిని కలిసి రైతుల సమస్యలు వివరించారు. ఎఇఒ, వివిఎ ఆర్‌బికెలో అందుబాటులో వున్న సర్వీస్ గురించి చర్చించి, రైతులను కల్లాల్లో కలిసి వారికి అవగాహన కల్పించాల్ని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వే-బిల్లులు కూడా త్వరగా ఇవ్వడం లేదని, దీంతో అన్ లోడ్ అవడం లేకపోతే తక్కువ ధరకే తమకు అమ్మేయమని చెపుతున్నారని వాపోయారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్య లను రైతు నాయకుల సమక్షంలో అధికారులకు తెలియజేశారు. మల్లిపూడి నర్సింహారావు, కర్రిరెడ్డి సత్యనారాయణ, రాంబాబు, వెంకటేశ్వర రావు, రాజా, అబ్బిరెడ్డి అన్నవరం, దేగల శ్రీను, పులిపాటి చిన్న పల్లి చక్రయ్య పెర్నీడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించాలి

కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజబాబు

తాళ్లరేవు : నిబంధనలు సడలించి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో పోలేక్కుర, జార్జి పేట, చిన్న బొడసపల్లి, పెదబొడసపల్లి, లచ్చి పాలెం గ్రామాలలో వ్యవసాయ భూములను పరిశీలించారు. అకాల వర్షం వల్ల మొలకెత్తిన ధాన్యాన్ని రైతులు జిల్లా కార్యదర్శి రాజబాబుకు చూపించారు. ప్రైవేటు వ్యాపారస్తులు బస్తా రూ.900కు ధాన్యం అడుగుతున్నారని, తక్కువ ధర కు ఇవ్వలేక పోతున్నామని తెలిపారు. ఎకరానికి రూ. 30 వేల చొప్పున 5 ఎకరాలకు లక్ష యాభై వేలు పెట్టుబడి పెట్టామని రైతు పంపన చంద్రరావు తెలిపారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, ప్రభుత్వ నిబంధనలను సడలించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వారం రోజుల్లో అకౌంట్లో డబ్బులు జమ చేయాలని, వెంటనే మురుగు డ్రెయిన్లు బాగు చేయించి నీళ్ల దిగే ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట పంపన చంద్రరావు, పంపన సత్యనారాయణ, కొండేపూడి వెంకన్న, కొండేపూడి సత్యనారాయణ, దొమ్మేటి జానకిరామ్, గుత్తుల శ్రీనివాస్, కొండేపూడి కష్ణమూర్తి ,కాజా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొన్నది 6 శాతం లోపే..

- మందకొడిగా ధాన్యం కొనుగోళ్లు
- కాకినాడ జిల్లాలో 50 శాతం కోతలు పూర్తి
- సేకరణ లక్ష్యం 2.60 లక్షల టన్నులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత నెల 19న కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాలకప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలుపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వాలని అధికారులు తీరుపై గొంతెత్తారు. దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు రబీ ధాన్యం కొనుగోలు చేస్తామని గతనెల 21న జరిగిన నీటిపారుదల సలహా మండలి (ఐఏబీ), జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమా వేశాల సందర్భంగా వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సీదిరి అప్పల రాజు అన్నారు. జిల్లాలో ఆర్‌బికెల ద్వారా వేగవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, తడిసిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివిధ సందర్భాల్లో జిల్లా అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తుంది. గత నెల మొదటి వారం నుంచి కాకినాడ జిల్లా వ్యాప్తంగా కోతలు ముమ్మరంగా జరుగుతు న్నాయి. ఈ ఏడాది 1.63 లక్షల ఎకరాల్లో రబీ వరి సాగు జరగ్గా ఇప్పటికే 50 శాతం కోతలు పూర్తయ్యాయి. మొత్తంగా 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగు తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది అయితే ప్రభుత్వం మాత్రం కేవలం 2.60 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని లక్ష్యం తీసుకుంది.


కొన్నది 15 వేల మెట్రిక్ టన్నులే

గత నెల 11వ తేదీన జెసి ఇలాక్కియా కరపలో ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. గడచిన 25 రోజుల్లో ఇప్పటివరకు కేవలం 15,027 టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. అంటే లక్ష్యం తీసు కున్న దానిలో కొనుగోళ్లు 6 శాతం మించలేదని లెక్కలు చెబుతున్నాయి. వీటిలో ఎంటియు 1153 రకం 6.320 టన్నులు, ఎంటియు 3626 (బొండాలు) రకం 10,824 టన్నులు, ఎంటియు 1121 రకం 3,330 టన్నులు, ఎంటియు 1152 రకం 248 టన్నులు, ఎంటియు 1156 రకం 644 టన్నులు ఉన్నాయి. కేవలం గండేపల్లి, సామర్లకోట, పెదపూడి, కరప, జగ్గంపేట, ఏలేశ్వరం, కిర్లంపూడి మండలాల్లో మాత్రమే 1931 మంది రైతుల నుంచి రూ.27.84 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయగలిగారు. ఇందులో ఇప్పటివరకు కేవలం రూ. 64 లక్షలు మాత్రమే రైతుల ఖాతాలకు జమయింది. రూ.10.92 కోట్లు కొద్ది రోజుల్లో జమ కావడానికి ప్రాసెస్‌లో ఉందని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. అధికా రులు, ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలుపై ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇస్తున్నా వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంటున్నాయి.

కొనుగోళ్లలో జాప్యం ఎందుకంటే..

రైతు తాను పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ప్రభుత్వం విధించిన అనేక నిబంధనలను పాటించాల్సి వస్తుంది. యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని తేమశాతం తగ్గించేందుకు మూడు నుంచి నాలుగు రోజులపాటు నిరంతరం శ్రమించి ఆరబెట్టాలి. దీనికి అదనపు ఖర్చులు అవుతున్నాయి. ఆ తర్వాత ఆర్‌బికె సిబ్బంది వచ్చి తేమశాతాన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. అనంతరం మిల్లులకు తరలించేందుకు వాహనాలను సిద్ధం చేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు గోనె సంచుల కొరత వలన మరో రెండు రోజులు కొనుగోళ్ల ఆలస్యమవుతున్నాయి. తీరా సంచుల్లో వేసి మిల్లులకు తరలించిన తర్వాత మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. నూక శాతం ఎక్కువగా ఉందంటూ సాకులు చెప్పి సొమ్ములు తగ్గిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే మిల్లు వద్ద అన్ లోడింగ్ చేసేందుకు హమాలీల కొరత వేధిస్తోంది. ఇలా కొనుగోలుకు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీంతో పలువురు రైతులు చివరకు తక్కువ ధరకే దళారు లకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసినా రెండు నుంచి మూడు నెలల పాటు సొమ్ములు జమ చేయడం లేదు. ఇప్పుడు తడిసిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడా నికి ఇటీవల మిల్లర్లు కొర్రీలు పెట్టారు. 22 శాతం వరకూ తేమ ఉంటే క్వింటాకు రైతులు 12 కేజీలు అదనంగా ఇవ్వాలని చెబుతు న్నారు. 22 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే ఒక్కో శాతానికి ఒక్కో కేజీ చొప్పున తీసుకునే విధంగా అధికారులు ఒప్పించారు.

మొలకలు వచ్చింది



ఎకరానికి రూ.35 వేలు పెట్టు బడి పెట్టి 5 ఎకరాలు కౌలుకు సాగు చేశాను. ఇటీవల కురిసిన అకాలవర్షాల కార ణంగా రెండు న్నర ఎకరాల్లో ధాన్యం తడిసి ముద్దయి మొల కలు వస్తున్నాయి. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం వెంటనే కొను గోలు చేయాలి.

ఎం.సత్యనారాయణ,రైతు, కరప

తక్కువ ధరకు అమ్ముకున్నాను



16 ఎకరాలు కౌలుకు బొండాలు రకం సాగు చేశాను. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవ డంతో 75కేజీల బస్తాను రూ.1,350 కి ప్రైవేటు వ్యక్తికి అమ్మాను. బస్తా వద్ద రూ.100 వరకూ కోత పడింది.

మేడిబోయిన ఏసుబాబు, రైతు, జి.వేమవరం, సామర్లకోట మండలం

ప్రజల క్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ గీత

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి వంగా గీత శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాల కింద ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ వివేకానందహాల్ నుంచి ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికాశుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన కొత్తగా పెళ్లయిన జంటలతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో లబ్ధి మొత్తాన్ని జమచేసిన అనంతరం ఎంపి గీత, కలెక్టర్ కృతికాశుక్లా లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందజేశారు.

508 మందికి రూ. 3.61 కోట్ల లబ్ధి : కలెక్టర్

కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. కాకినాడ జిల్లాకు సంబంధించి జనవరి-మార్చి, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 508 మంది లబ్ధిదారులకు రూ. 3.61 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని తెలిపారు. అర్హులైన వారిని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించి ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి రూ. లక్ష, ఎస్‌సి, ఎస్‌టి (కులాంతర వివాహం)లకు రూ.1.20 లక్షలు బిసిలకు రూ.50 వేలు బిసిల (కులాంతర వివాహం)కు రూ.75వేలు, మైనార్టీలకు రూ. లక్ష చొప్పున వివిధ కేటగిరీలకు లబ్ధి చేకూరుతోందని కలెక్టర్ వివరిస్తూ కొత్త జంటలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ పి.నారాయణమూర్తి, డిఆర్‌డిఎ డిపిఎంలు వివి రాయ్, భరత్‌బీ ఎపిఎం ఎస్.వేదకుమారి, వివిధ ప్రాంతాలకు చెందిన కొత్తగా పెళ్లయిన జంటలు హాజరయ్యారు.



మెగా చెక్‌ను అందజేస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని బిఎస్ఎ జిల్లా అధ్యక్షులు గుత్తాల శ్రీరాములు అన్నారు. బుద్ధ జయంతి సందర్భంగా బుద్ధుని పంచశీల, అష్టాంగ మార్గాలను యువత అనుసరించాలని కోరారు. కాశి జానకిరాముడు, మాత మహ లక్ష్మి, గుర్రాల అబ్బాయి, జక్కల ప్రసాద్ బాబు, రామకృష్ణ, కాశీ కరుణ పాల్గొన్నారు. జై భీమ్ పేట బుద్ధవిహార్‌లో బౌద్ధ జయంతిని నిర్వహించారు. విహార్ వ్యవస్థాపక అధ్యక్షులు పంతగడ ఆనంద మోహన్, కొమ్మబత్తుల రఘు వైశాఖ పూర్ణిమ విశిష్టతను తెలిపారు.కార్యక్రమంలో కెవి పిఎస్ మండల కార్యదర్శి విప్పర్తి శ్రీనివాస రావు, ధర్మమిత్ర డి.రవీంద్రుడు, కాశి వెంకటరమణ, పాలిక శివప్రకాష్, వడ్డి ఏడుకొండలు, ఎడ్ల కుటుంబ రావు, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, పెయ్యల రమేష్ పాల్గొన్నారు.

7న కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమావేశం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కాంట్రాక్ట్ అసోసియేషన్ కీలక సమావేశం గుంటూరులో ఈ నెల 7న నిర్వ హిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొర్ల మాణిక్యం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల హామీలు భాగంగా జగన్మోహన్ రెడ్డి తెలిపిన విధంగా కాంట్రాక్ట్ రెగ్యులేషన్‌పై చర్చజరుగుతుందన్నారు. గత నెల 30న తెలంగాణ ప్రభుత్వం 3,753 కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ రెగ్యులర్ చేసి పర్మినెంట్ చేశారన్నారు. రాజస్థాన్లో 1,10,279 మందిని ఒడిస్సాలో 57 వేల మందిని, పంజాబ్లో 27 వేల మంది రెగ్యులర్ చేశారని తెలిపారు. సమావేశానికి తెలంగాణ ఎంఎల్‌సి కొప్పిశెట్టి సురేష్, రాష్ట్ర నేతలు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ 26 జిల్లాలకు చెందిన నాయకులు హాజరవుతారు అన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న మోడీ



సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - కాకినాడ

దేశంలో కోట్లాదిమంది కూలీలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అందులో భాగం గానే ఈ సంవత్సరం బడ్జెట్లో 30 వేల కోట్లు తగ్గించిందని దడాల సుబ్బారావు విమర్శించారు. ఈ పథకం వల్ల కూలీలకే కాకుండా రాష్ట్రానికి కూడా మేలు జరుగుతుందని ఉపాధి హామీ డబ్బులతోనే రాష్ట్రంలో సిమెంట్ రోడ్లు, అంగన్ వాడీ భవనాలు, సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు వంటివి నిర్మిస్తున్నారని, ముఖ్యంగా పేదలు నిర్మించుకుంటున్న గృహ నిర్మాణంలో కూడా ఉపాధి డబ్బులు కేటాయిస్తున్నారని ఇలాంటి గొప్ప పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నోరు మెదపక పోవడం చాలా అన్యాయమని విమర్శించారు.శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కమిటీ సమావేశం కాకినాడ సుందరయ్య భవన్లో సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఇటీవల మరణించిన సంఘం జాతీయ నాయకులు సునీత్ చోప్రా, సంఘం తూర్పు గోదావరి జిల్లా మాజీ నాయకులు పచ్చిమాల వసంతకుమార్‌లకు నివాలులు అర్పించారు. సమావేశంలో కార్యకలాపాల నివేదికన సంఘం జిల్లా కార్య దర్శి కెఎస్.శ్రీనివాస్ ప్రవేశపెట్టగా జిల్లా నాయకులు కూరాకుల సింహాచలం, సిహెచ్ వెంకట లక్ష్మి, డి.అదృష్టదీపుడు, ఆర్. భూలోకం, సి హెచ్.కష్ణ, లాజర్, పొట్లకాయల కృష్ణ, తణుకు రాజు పాల్గొన్నారు.

డ్రోన్‌లతో రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకంలో భాగంగా ప్రతిపాదించిన డ్రోన్ ఫ్లైయింగ్ సర్వే కార్యక్రమాన్ని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక రంగరాయ వైద్య కళాశాల క్రీడామైదానంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్‌కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.కమిషనర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ మొత్తం ప్రక్రియను షార్ ఐటి ఆపరేషన్స్ సంస్థ చేపడు తోందని, సుమారు వారం రోజుల వ్యవధిలో మొత్తం నగరాన్ని డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తి చేస్తుందని చెప్పారు. ఇవన్నీ పూర్తయ్యాక, భూమి యజమానులకు భూమి హక్కు పత్రాలను పంపిణీ చేస్తామన్నారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కర్రి పద్మశ్రీ, ఎడిసి సీహెచ్ నాగనం సింహారావు, డిసి కోన శ్రీనివాస్, డిసిపి హరిదాసు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో శానిటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నగరంలోని కాలనీ అసోసియేషన్‌లతో అంశంపై కమిషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. నిర్మాణాలు లేక నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రతి ఆదివారం ఎంపిక చేసిన నాలుగు ప్రాంతాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టనున్నట్లు కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల చెప్పారు. ఈ ప్రక్రియలో కార్పొరేషన్ తో పాటు కాలనీ అసోసియేషన్లు, స్వచ్ఛంద సేవా సంస్థలను కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు.ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వైడి రామారావు అన్ని కాలనీల సంక్షేమ సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమావే శంలో ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి శ్రీరామ నర్సింగరావు, కార్యదర్శి జివికె.వర్మ, ఆల్ ఈజ్ వెల్ ప్రతినిధి కిషోర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీ చరణ్, సానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు వివిధ కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా డిసిల్టేషన్

పూడిక తీత పనులను నిర్ధేశించిన సమయం లోపుగా పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీ రింగ్, ప్రజా రోగ్య విభాగానికి చెందిన అధికారులతో డిసిల్టేషన్ పనుల ప్రగ తిని సమీక్షించారు. ఎడిసి సీహెచ్ నాగనరసింహారావు, ఎస్ఈ పి.సత్యకుమారి, ఎంహెచ్‌వో డాక్టర్ ఫధ్వీచరణ్, పాల్గొన్నారు.

ధాన్యమంతా కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందొద్దు
- ఆర్‌బికెల ద్వారా వేగవంతంగా చర్యలు
- అర్హత మేరకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందేలా చర్యలు

ప్రజాశక్తి -కరప

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేశామని, రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని కలెక్టర్ కృతికాశుక్లా భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆమె కరప మండలంలో పర్యటించారు. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కరప ఆర్‌బికెను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం భీమన్న కర్ర కాలువను పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 65 వేల హెక్టార్లలో వరి సాగు జరిగిందని.. ఇందులో 50 శాతం మేర కోతలు పూర్తయినట్లు తెలిపారు. బొండాలు రకం ధాన్యానికి వర్షాల వల్ల నష్టం జరగలేదన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్‌బికెల ద్వారా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్టు స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి, పంట నష్టాలను అంచనా వేస్తామన్నారు.ఆమె వెంట జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పౌర సరఫరాల డీఎం డి.పుష్పమణి, కరప మండల తహశీల్దార్ పి.శ్రీనివాస రావు, ఎంపిడిఒ కె.స్వప్న, ఇతర అధికారులు ఉన్నారు.


కాలువల పనులు పూర్తిచేయాలి

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి పొలాల్లో నీరు నిలిచిపోకుండా డ్రెయిన్ల ద్వారా సాఫీగా బయటకు వెళ్లిపోయేలా కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జెసి ఎస్.ఇలాక్కియాతో కలిసి వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ కోర్టుహాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రైతులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరక్కూడదన్నారు. వర్షాలు ఆగిన వెంటనే నష్టాలపై సర్వేచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ జెడి న్.విజయ్ కుమార్, పౌర సరఫరాల డిఎం డి.పుష్పమణి, జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ పాల్గొన్నారు.



కరపలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కార్టూ'నిజం'



వచ్చే ఎన్నికల్లో కూడా ఈ కాలనీల్లాగే అవుతుందేమో మన పరిస్థితి..!!!

ఆదిత్య కబడ్డీ లీగ్ విజేత మెకానికల్ జట్టు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల వివిధ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ పోటీలలో మెకానికల్ జట్టు విజేతగా నిలిచింది. ఏ.ఐ.ఎం.ఎల్. టీమ్ రన్నర్ గా ద్వితీయ స్థానంలో నిలిచింది. గత పదిహేను రోజులుగా 19 టీమ్ ల మధ్య హెూరాహెూరీగా జరిగిన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫిజికల్ డైరెక్టర్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తూ పూర్తి పారదర్శకంగా జరిగిన పోటీలు విజయ వంతంగా ముగిశాయి. క్యాంపస్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రెడ్డి విజేత టీమ్‌కు ట్రోఫీ, రూ.2500, రన్నర్ టీమ్ కు ట్రోఫీ, రూ.1500 బహు మతులు అంద జేశారు. కార్యక్ర మంలో సి.హెచ్. మురళి మోహన్, డీన్. జె.డి.వెంకటేష్, ఏ.ఐ.ఎం.ఎల్. విభాగాధిపతి. ఎం.వెంకటేష్, స్పోర్ట్స్ విభాగం కన్వీనర్ వైదేహి, కోచ్ జి.వి. ప్రతాప్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ వి. రమేష్ నాయుడు, బి.సురేష్,ఎన్. నవీన్ కుమార్, ఎం.తేజేశ్వరావు, ఐ.ప్రేమ్‌కుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలతో ఆదిత్య అధ్యాపక బృందం

పరిశీలనే సైన్స్ పురోగతికి తొలిమెట్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విద్యార్థులు ప్రశ్నించే చైతన్యం కలిగివుండాలని, పరిశీలన సైన్స్ ప్రగతికి తొలి మెట్టు అని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.కృష్ణసాయి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాధవపట్నం జమునా నగర్ బాల మందిరంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం ఐదోరోజు శుక్రవారం జరిగిన సైన్స్ షోలో కృష్ణ సాయి చిన్న చిన్న ప్రయోగాల ద్వారా, సైన్స్ సూత్రాలను వివరించారు. జన విజ్ఞాన వేదిక రామచంద్రపురం నాయకులు జి.ఈశ్వరరావు చిట్టి ప్రయోగాలుతో శాస్త్రీయ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక కన్వీనర్ అంగర గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతుల పరామర్శకు ఆంక్షలా

ప్రజాశక్తి - జగ్గంపేట

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలో నష్టపోయిన వరి సాగు రైతులు పరామర్శించడంప ఆంక్షలు విధించడం సరికాదని జగ్గంపేట మాజీ ఎంఎల్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతుల నెహ్రూ అన్నారు తూర్పుగోదావరి జిల్లాలోని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను పరామర్శిస్తుంటే పోలీసులు వైసిపి కార్యకర్తల వలె ప్రవర్తిం చడం సరికాదన్నారు



చంద్రబాబుతో మాట్లాడుతున్న జ్యోతుల

రైతుల ఇబ్బందులపై చంద్రబాబుకు వినతి

తాళ్లరేవు: ప్రస్తుత ప్రభుత్వం లో రైతులు పడుతున్న ఇబ్బందులపై తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందజేసినట్లు ధూళిపూడి వెంకటరమణ (బాబి) తెలిపారు.అకాల వర్షాలు కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ద్రాక్షారామ మండలం వేగాయమ్మ పేటలో పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వినతిపత్రం అందించామని బాబీ అన్నారు. రైతు నాయకులు మట్టా ప్రభాకర్, ఆకుల రామకష్ణ, ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జి దాట్ల సుబ్బరాజు, గుత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న తాళ్లరేవు నాయకులు

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.10 లక్షల వ్యయంతో మండ లంలోని వెంకట కృష్ణారాయపురం కొత్తూరు కాలనీలో నిర్మించే వినాయ కుని ఆలయం నిర్మాణ పనులకు ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొర బాబు శంకుస్థాపన చేశారు. కొత్తూరులో కల్వర్టుల నిర్మాణం పనులకు దొరబాబు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వెంట గ్రామ సర్పంచి మోర్త పూర్ణిమ, ఉప సర్పంచి గొల్లపల్లి సర్వేశ్వర రావు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, పెద్దాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, గ్రామ కార్యదర్శి శ్రీహరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామలాంబ జాతర

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రతీ ఏటా వేసవి కాలంలో మండలంలోని అచ్చంపేట, గొంచాల గ్రామాల్లో గ్రామ దేవత శ్యామలాంబ అమ్మవారి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అచ్చంపేటలోని అమ్మవారి ఆలయంలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి నాయకులు వెంకన్నబాబు, వింటి బాబ్జీ, పనసపాడు గ్రామ సర్పంచి చీకట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు లారీలు ఢీ

ప్రజాశక్తి - గండేపల్లి
గండేపల్లి మండలం జడ్.రాగంపేట వాటర్ ట్యాంక్ సెంటర్‌లో జాతీయ రహదారిపై డివైడర్ వద్ద రోడ్డు దాటుతున్న లారీని అదే సమయంలో జగ్గంపేట వైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ముందు లారీ వెనుక భాగం నుజ్జు అయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు
తాళ్లరేవు గ్రామపంచాయతీ మాధవరాయుడిపేటకు చెందిన మండపల్లి వీరమ్మ(65) విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఇంటి వద్ద బోరింగ్ కొడుతుండగా విద్యుత్ మోటార్ వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురైందని స్థానికులు తెలిపారు. ఆమె భర్త గతంలోనే మరణించాడని తెలిపారు. అయితే ఈ ఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని ఎస్ఐ. వీరబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు బాబి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం
రాజానగరం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మెర్లపాలెనికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు మెర్ల బాబి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాబి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

అవిడి సర్పంచ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి


సర్పంచ్ దాడిలో తీవ్రంగా గాయపడిన సుభాష్

పంచాయతీకార్మికునిపై దాడి అమానుషం
సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమలాపురం
కొత్తపేట మండలం అవిడి పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న దువ్వా ప్రవీణ్‌పై సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ దాడి అమానుషమని, వెంటనే వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అవిడి పంచాయతీలో దువ్వా చంద్రశేఖర్ పారిశుధ్యకార్మికుడిగా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా ఆయన అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో చంద్రశేఖర్ కుమారుడు దువ్వా ప్రవీణ్ పనికి వెళ్తున్నాడు. పనిచేస్తున్నా వేతనం ఇవ్వకపోవడంతో ప్రవీణ్ సర్పంచ్‌ను వేడుకొన్నాడు. దీంతో ఆగ్రహానికి గురైన సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ కలిసి కార్మికుల ప్రవీణ్‌పై దాడికి దిగారు. ప్రాణం పోయేటట్లు దాడి చేశారు. వేతనాలు ఇవ్వమని వేడుకుంటే ప్రాణం పోయేటట్లు కొడతారా? అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల పట్ల, దళితుల పట్ల అతి క్రూరంగా వ్యవహరించిన సర్పంచ్, అతని కుమారుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి పంచాయతీ కార్యదర్శి సమయంలోనే జరిగిందన్నారు. కావున అతనిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

'ఉపాధి'కి కేంద్రం తూట్లు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్
ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.దైవవాణి అన్నారు. శుక్రవారం ఆమె నల్లమిల్లి, వేమవరం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో భారీ కోత విధించిందన్నారు. బడ్జెట్‌లో 20 శాతానికిపైగా గత బకాయిలు చెల్లించడానికే ఖర్చు అవుతుందన్నారు. 100 రోజుల పని కల్పించేందుకు రూ.2.72 లక్షల కోట్లు అవసరమవుతాయన్నారు. వేతన జాబితాలను ఎస్‌సి, ఎస్‌టి, ఇతరులు అనే కేటగిరీలుగా విభజించడం వల్ల పలు చిక్కులు వస్తాయన్నారు. ఇది కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం పేదల కోసం కాకుండా ధనికులు, కార్పొరేట్‌ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పనికోరే వారందరికీ పని కల్పించాలనీ, రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట పి.ఆనందరావు, సంఘం సభ్యులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి కూలీలతో దైవవాణి


చక్రస్నానంలో పాల్గొన్న ఇఒ, పురోహితులు

ఘనంగా సత్యదేవుని చక్రస్నానం

ప్రజాశక్తి-అన్నవరం
అన్నవరం సత్యనారాయణస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా 6వ రోజైన శుక్రవారం శ్రీచక్రస్నానం, వసంత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంపా తీరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వమించారు. అనంతరం దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్, సహాయ కమిషనర్ రమేష్‌బాబు, పాలకమండలి సభ్యులు పేరూరి బదరీ నారాయణలతో పాటు అర్చకులు, పురోహితులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన వస్త్రాలను ధరింప చేసి వసంతోదకాన్ని స్వామి, అమ్మవార్ల పైన, భక్తులపైన చల్లి ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం వసంతోత్సవాన్ని నిర్వహించారు. ముత్తైదువులకు దంపతి తాంబూలాలు అందజేశారు. తదుపరి స్వామి,అమ్మవార్లతో కలిసి అర్చకులు, పురోహితులు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు ఒకరిపైఒకరు రంగులు జల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.

వైసిపి నేతల దాడులు దారుణం

ప్రజాశక్తి-కొత్తపేట
ఆవిడి పంచాయతీ పారిశుధ్య కార్మికుడు దువ్వ ప్రవీణ్‌పై వైసిపి నేతల దాడి దారుణమని టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ అన్నారు. దాడి బాధితులను ఆయన పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వేతనాలు ఇవ్వాలని అడిగినందుకు వైసిపి సర్పంచ్ రెడ్డి వెంకటరామసుబ్రహ్మణ్యం, అతని కుమారుడు, వైసిపి గ్రామ అధ్యక్షుడు సుభాష్ దాడికి దిగడం అమానవీయమన్నారు. ఇది వైసిపి నేతల దాడుల సంస్కృతికి నిదర్శనమన్నారు. బధితునికి మెరుగైన వైద్యం అందించాలి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, దాడికి దిగినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట అవిడి మాజీ సర్పంచ్ రెడ్డి తాతాజీ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, కార్యదర్శి కుంచే సుధీర్‌బాబు, ఎంపిటిసి సభ్యులు చిత్రపు ఆనందబాబు తదితరులున్నారు.

రైతుకు అన్యాయం : కామన

ప్రజాశక్తి - మండపేట
రైతే ఈదేశానికి వెన్నెముఖ అని అందరూ చెబుతో మరో పక్క రైతుకు అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల అభిమానం, గౌరవం ఉంటే తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు రైతుల నుంచి ఎలాంటి నగదు తీసునకోకుండా, తరుగు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. జిల్లా రైస్ మిల్లర్లు అధ్యక్షులు, స్థానిక ఎంఎల్ఎ కలిసి రైతుల సమస్యలను పరిశీలించి మిల్లర్లతో మాట్లాడాన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. ట్రాక్టర్ల తొట్టెలకు రిజిస్ట్రేషన్ నెంబరు లేక పోయినా అనుమతి ఇవ్వాలని కోరారు.

తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం
వర్షాలకు తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి తెలిపారు. ధాన్యం తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే కిలో చొప్పున తగ్గించి కొనుగోలు చేస్తామన్నారు. మండలంలో వర్షాలకు ముందే 95శాతం కోతలు పూర్తయ్యాయన్నారు. మండలంలోని ఎర్రవరం, సి.రాయవరం గ్రామాల్లో కొంత మేర ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యంపై 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో 96 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతు భరోసా కేంద్రాల కొనుగోలు చేశామన్నారు. ఆమె వెంట ఎంపిఇఒ దాడిశెట్టి దివ్య, రైతులు ఉన్నారు.

'ఆదిరెడ్డి' కస్టడీ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్
టిడిపి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌ల ఐదు రోజుల కస్టడీ కోరుతూ సిఐడి పోలీసులు జిల్లా కోర్టులో వేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి గందం సునీత కొట్టేశారు. నిందితులు తమ విచారణకు సహకరించలేదని, వాస్తవాలు చెప్పలేదని, ఈ కేసులో భారీ మొత్తంలో సొమ్ము పక్కదారి పట్టిందని, ఈ కేసుకు సంబంధించిన అనేక అంశాలపై రాబట్టాల్సి ఉందని ఈ మేరకు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఐదు రోజుల పాటు పోలీసు కస్టడికి ఇవ్వాలని సిఐటియు పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. నిందితుల తరుపున సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు వాదించారు. పోలీసు కస్టడీ పిటిషన్‌లో విచారణ దేనిపై జరుపుతారో స్పష్టత లేదన్నారు. క్రిమినల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్ రూల్ 26 ప్రకారం స్పష్టత లేకుండా ఈ వేసిన ఇటువంటి పిటిషన్లను అనుమతించ కూడదన్నారు. అంతేకాకుండా నిందితుల కంపెనీలో ఉన్న అన్ని డ్యాక్యుమెంట్లను వివిధ విచారణ సంస్థలు స్వాధీనం చేసుకున్నాయన్నారు. ఇప్పుడు నిందితులను విచారించినంత మాత్రన్న ఎటువంటి కొత్త అంశాలు వెలుగు చూసే అవకాశం లేదన్నారు. ఇరువిరి వాదనలు విన్న అనంతరం సిఐడి పోలీసులు వేసిన పిటిషన్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కొట్టేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

కులమతాలకు అతీతంగా 'ఖిద్మత్' సేవలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
కులమతాలకతీతంగా కాకినాడ ఖిద్మత్ కమిటీ సేవలు అందిస్తుందని కమిటీ అధ్యక్షులు చిష్టి, కార్యదర్శి హుస్సేన్ తెలిపారు. ఈనెల 6న భైరవపాలెంలో వివాహం చేసుకోబతున్నా కాకినాడ జగన్నాథపురం గోలీల పేటకు చెందిన ఆది లక్ష్మి అనే యువతికి బీరువా, మోదటి వస్త్రాని వారు అందించారు. తల్లి తండ్రులు లేని కారణంగా స్థానికులు ఆమెకు అండగా నిలిచి వివాహం చేస్తున్నారు. ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురాగా ఈ సాయం అందించామని చిష్టి తలెఇపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అజ్జు, హసన్ షరీఫ్, నౌషాద్, కమిటీ సభ్యులు ఖాజా, ఏహ్తిషాముదల్ హఖ్, హుస్సేన్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - కాకినాడ
పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాలకు అనుగుణంగా తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో ఈ నెల 8 నుంచి జూన్ 6వరకూ వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం జెసి ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు పాల్గొని శిక్షణ పొంది విజ్ఞానవంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి విఎల్‌ఎన్‌ఎస్‌వి.ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎల్.వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, సిబ్బంది డి.రవికుమార్, సాయివెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం
స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 8నుంచి జూన్ 11వరకూ జరిగే వేసి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు విద్యార్థులకు సూచించారు. పాఠశాలల పిల్లలను ఈ శిబిరాలకు పంపాలని కోరుతూ ఆయన శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఎంఇఒ సిహెచ్‌వి.సత్యనారాయణలను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకూ ఈ తరగతులు ఉంటాయన్నారు.కథలు వినడం, పుస్తకాలు చదివించడం, చదివిన పుస్తకాలపై సమీక్ష, పెయింటింగు, నృత్యం, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్, సంగీతం వంటి అంశాలపై పిల్లలకు శిక్షణ ఇస్తారన్నారు.

సామర్లకోటలో ప్రత్యేకాధికారి పర్యటన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న జగనన్నకు చెబుదాం, భారీ వర్షాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్, రహదారులు, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న, జెసి ఇలాక్కియా వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి సామర్లకోట మండలంలో పర్యటించారు. ఉండూరులో ఉన్న దేవి రైస్ మిల్లును తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా తరలించిన ధాన్యం నిల్వల వివరాలను ప్రత్యేక అధికారిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ఆర్‌బికెల ద్వారాధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, ట్రాన్స్ పోర్ట్, హమాలీల ఛార్జీలు, ఆర్‌బికె మరియూ రైస్ మిల్లుల అనుసంధానం, సేకరించిన మొత్తం ధాన్యం వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందలంలో వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ డిఎం డి.పుష్పమణి, ఎడిఎ జివి.పద్మశ్రీ, సామర్లకోట ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి పి.వసంత మాధవి, తహశీల్దార్ ఎస్‌ఎల్‌ఎన్.కుమారి ఇతర అధికారులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో...

11లోగా ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - అనపర్తి
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, ఉద్యోగులు ఈ నెల 11వ తేదీలోగా ఇకెవైసిని తప్పనిసరిగా చేయించుకోవాలని అనపర్తి ఉపఖజానా అధికారి దాక్షాయణి ఒక ప్రక టనలో తెలిపారు. ఆధార్ నెంబరుతో లింక్ అయిన ఫోన్‌నెంబరు వెంట తీసుకొసన్తే తమ కార్యాలయంలో ఇకెవైసి చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి -అనపర్తి
వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, ఎమ్‌డి వీరపాండ్యన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల అన్నదాతలు పడుతున్న కష్టాల్ని వీరపాండ్యన్‌కు ఎంఎల్ఎ వివరించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నియోజకర్గ పరిధిలో చేతికొచ్చిన పంట దక్కకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వారికి అండగా నిలిచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. బొండాలు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన వీరపాండ్యన్ అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా జెసిని ఆదేశించారని ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

పొలమూరులో ఘనంగా మదనగోపాలస్వామి కల్యాణం

ప్రజాశక్తి -అనపర్తి
మండలంలోని పొలమూరు రుక్మిణి సత్య భామ సమేత మదనగోపాల స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్‌పిటిసి సత్తి గీతావరలక్ష్మి, ఉప సర్పంచి సత్తి సూరారెడ్డి, వ్యాపార వేత్తలు సత్తి బ్రహ్మారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఇబ్బందులు

ప్రజాశక్తి -అనపర్తి
వర్షాలతో అనపర్తి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు రహదారులు ఎత్తుగా ఉండడం, వాటికి ఆనుకుని ఉన్న లింకు రోడ్లు పల్లంగా ఉండడంతో అవి వర్షపు నీటితో నిండిపోయాయి. దీనికి తోడు డ్రెయినేజీల్లో మురగునీరు వర్షపునీటితో కలిసి రోడ్లపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటిలో వీధులన్నీ కంపుగొడుతున్నాయి. ఎప్పుడు ఏ వ్యాధిసోకుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహేంద్రవాడ, కొప్పవరం తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

అల్లుకున్న నిర్లక్ష్యం

పెద్దాపురం : స్థానిక 18 వ వార్డు పరిధి పరదేశమ్మ కాలనీ గౌరీ కోనేరు చెరువు గట్టు వీధిలో విద్యుత్ స్తంభాన్ని లతలు అల్లుకుపోతున్నాయి. విద్యుత్తు స్తంభం పైన విద్యుత్ సరఫరాకు సంబంధించిన విద్యుత్ వైర్లకు సైతం ఈ లతలు అల్లుకుపోయాయి. వీటి ద్వారా విద్యుత్తు ప్రసరణ జరిగితే ప్రమాదాల సంభవిస్తాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్నందున అధికారులు స్పందించాలని కోరుతున్నారు.




మత్స్యకార సదస్సు వాయిదా

యు.కొత్తపల్లి : ఫిషింగ్ హార్బర్‌లో ఈనెల 6న జరగాల్సిన మత్స్యకార సదస్సును వాయిదా వేశామని వైసిపి మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ శుక్రవారం తెలిపారు. మంత్రులు సిదిరి అప్పలరాజు, రాజ్యసభ సభ్యులు మోపిదేని వెంకటరమణ, పొన్నాడ సతీష్ తదితరులు రావాల్సి ఉన్న కొన్ని కారణాలవల్ల మత్స్యకార సదస్సు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు

'నాడు - నేడు' పనుల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట
స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న ఫేజ్-2 'నాడు-నేడు' పనులను కాకినాడ డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి ఆర్‌జె.డానియేల్ రాజు శుక్రవారం పరిశీలించారు. హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ ద్వారా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ పనులు పూర్తి చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల, జిటి వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. జూన్ 12 నాటికి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జడ్‌పి బాలికల ఉన్నతపాఠశాలలో పాఠ్య పుస్తకాల స్టాక్ పాయింట్‌ను ఎంఇఒ వై.శివరామకృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని డివైఇఒ, ఆర్‌జెడి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తోటకూర సాయి రామకృష్ణ, యు.మీనామాధురి, సిఆర్‌పి శ్రీనివాస్, వార్డ్ సెక్రటరీ ఒదూరి స్వామిశ్రీనివాస్, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.


పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న డానియేల్


మాదకద్రవ్యాల హబ్‌గా ఎపి : బండారు

ప్రజాశక్తి - ఆలమూరు
మాదకద్రవ్యాల హబ్‌గా ఎపి తయారైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి రాష్ట్రం గుండా రవాణా అవుతుందన్నారు. వైసిపి హయాంలో గంజాయి రవాణా పెరిగిపోయిందన్నారు. తాజాగా మన్యంలోని ముంచంగిపట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీపురం వద్ద మే 1న 840 కిలోల గంజాయిని పట్టుకున్నారన్నారు. ఎన్‌సిబి వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2021లో 7.5 లక్షల కిలోల గంజాయిని అధికారులు సీజ్ చేస్తే దానిలో రెండు లక్షల కిలోలకు పైగా గంజాయి రాష్ట్రంలోనే పట్టుబడిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నేతలు మెర్ల గోపాలస్వామి, సతీష్, ఇ.సత్తిబాబు, రాయుడు సుధాకర్, ఆకుల రామకృష్ణ, కార్యకర్తలు తదితరులున్నారు.

7న థాయ్ బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-రావులపాలెం
రావులపాలెం సిఆర్‌సి ఆధ్వర్యంలో ఈ నెల 7న రాష్ట్ర స్థాయి ముయి థాయ్ బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ కమిటీ సభ్యులు టి.వెంకటలక్ష్మి, సిహెచ్.నాగరాజు, టి.కిరణ్‌కుమార్. తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో జరుగుతాయన్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్న సిఆర్‌సి ప్రెసిడెంట్ తాడి నాగమోహన్‌రెడ్డి, సెక్రటరీ కర్రి అశోక్‌రెడ్డి, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు, ఎ.శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు


నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, కమిషనర్ ద్విజ్ గోయల్, సిఐ షణ్ముగం

రమణయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం
యానాం ప్రథమ ప్రాంతీయ పరిపాలనాధికారి దడాల రమణయ్య వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెండా స్తంభం వద్ద నున్న ఆయన విగ్రహానికి ఆర్ఒఎ ఆర్ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, సీఐ షణ్ముగంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెల్లి గోపీనాథ్, నల్లా సూర్యప్రకాష్ రావు,రమణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

స్థానిక పడవలరేవు వీధిలో వేంచేసి ఉన్న శ్రీలలితా దేవి ఆలయంలో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. ముమ్మిడి సత్యానందం దంపతలు లక్ష కుంకు మార్చన పూజను నిర్వహించారు. కార్యక్రమానికి యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జూన్ 4న కానిస్టేబుల్ వ్రాత పరీక్ష

పుదుచ్చేరి పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా గత మార్చి నెలలో నిర్వహించిన శారీరక దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం కోసం జూన్ 4న (ఆదివారం) పుదుచ్చేరిలో రాత పరీక్ష నిర్వ హించనున్నట్లు ప్రభుత్వ అండర్ సెక్రటరీ ఎం.కన్నన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి హాల్ టికెట్ల డౌన్లోడ్, పరీక్షా వేదికలు మొదలైన వివరాలు త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.



అవార్డు గ్రహీతలకు సత్కారం

పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చిన ఎంతో ప్రతిష్టాత్మక కలైమామణి అవార్డులను అందుకున్న యానానికి చెందిన నలుగురిని భారతీయ దళిత సాహిత్య అకాడమీ, స్ఫూర్తి సాహితీ సమైక్య సంయుక్తంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, దాట్ల దేవాదానంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి హాజరయ్యారు. అవార్డు గ్రహీతలు డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి, కోరుకొండ ప్రసాద్‌రావు, గ్రంధి సత్యనారాయణమూర్తి, ముమ్మిడి శ్రీవీరనాగప్రసాద్‌లను సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ అవార్డులు రావడం యానాం ప్రాంతానికి గర్వకారణమన్నారు. వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ఎఒ నామాడి అప్పారావు, కమిడి ప్రభాకర్‌రావు, సత్యనారాయణమూర్తి, కెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నైటింగేల్‌కు ఘన నివాళి

ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు నర్సింగ్ విద్యార్థులు కొవ్వుత్తులతో నివాళులర్పించారు. మదర్ థెరీసా పోస్ట్ గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కళాశాలలో నర్సింగ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ కనకాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ ఆర్.మునిస్వామి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయన్నారు. అనంతరం విద్యార్థులతో వృత్తిపరమైన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వరుగు భాస్కర్‌రెడ్డి, విజయలక్ష్మి, వేలంగి సత్యశ్రీ, అమీర్, దుర్గేశ్వరి, పద్మ, ధనలక్ష్మి, బాపిరాజు, ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మార్క్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట
తత్వవేత్త, ఆర్థిక వేత్త మార్క్స్ 205వ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో నివాళులిర్పంచారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పాల్గొని మాట్లాడారు. మానవాళి ఉన్నంత కాలం మార్క్స్ సిద్ధాంతం బతికే ఉంటుందన్నారు. సమాజం సోషలిజం వైపు అభివృద్ధి చెందాలంటే పోరాటాలే శరణ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మార్క్స్ రచనలను అధ్యయనం చేసి సమాజ పురోగబివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, రామదాసు, రమణ, అర్జున్‌రావు పాల్గొన్నారు.